క్లుప్తంగా

అయోధ్య బయలుదేరిన రామభక్తులు



తెలకపల్లి: మండల కేంద్రం నుంచి అయోధ్య రామమందిరానికి శుక్రవారం రామభక్తులు బయలుదేరారు. స్థానిక హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలరామచంద్రుడి దర్శనార్థం రామభక్తులు ప్రత్యేక రైళ్లలో అయోధ్యకు తరలివెళ్తున్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో రెండో విడుతలో 15 మందితో కూడిన రామభక్తబృందం అయోధ్యకు తరలివెళ్లారు. అయోధ్య బాలరాముడితో పాటు కాశీవిశ్వనాథుడి దర్శనం అనంతరం తిరుగు పయనం అవుతామని భక్తులు పేర్కొన్నారు. తరలినవారిలో బీజేపీ మండల అధ్యక్షుడు నరేంద్రాచారి, రామభక్తులు ఎర్రగిన్నెల రవికుమార్, ఎస్ చంద్రశేఖర్, పి చంద్రమౌళి, బి రమేష్, చెన్నబాబు, స్వప్న తదితరులు వెళ్లారు.

విరాళాలు సేకరణ



మన్ననూర్: ఉమ్మడి అమ్రాబాద్ మండలం రాయలగండి క్షేత్రంలో వెలసిన లక్ష్మీచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి రెండో వారంలో ఏడు రోజుల పాటూ వైభవంగా నిర్వహించనున్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ గ్రామాల బాధ్యుల సమక్షంలో ప్రభోత్సవం, కల్యాణోత్సవం తలంబ్రాల బియ్యం స్వామి వారి ఆలయానికి తీసుకొస్తారు. ఇందులో భాగంగా మన్ననూర్‌లో అంబేడ్కర్ సంఘం, గ్రామస్తులు బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల కోసం శుక్రవారం గ్రామంలోని ప్రముఖుల నుంచి విరాళాలు సేకరించే కార్యక్రమం చేపట్టారు. గ్రామస్తులు సెవ్వ బాలయ్య, ఆంజనేయులు, రాజేష్, రంజిత్, మధు, శేఖర్, అంజి, హరి, భరత్, సతీష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉపాధి పనులు



పెద్దకొత్తపల్లి: మండలంలోని గంట్రావుపల్లి, వెన్నచర్ల గ్రామాల్లో ముమ్మరంగా ఫీడర్ చానల్ పనులు కొనసాగుతున్నాయి. ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి రోజు 650 మంది కూలీలు పనులు చేస్తున్నట్లు ఏపీఓ మంజుల తెలిపారు. జాబ్‌కార్డు పొందిన వారంతా కూలీ పనులకు వెళ్లాలని సూచించారు.

ఎంపీ టికెట్ మల్లురవికే ఇవ్వాలి

బిజినేపల్లి: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డా.మల్లు రవిని నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు మొల్గర రాములు అధిష్టానాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగర్‌కర్నూల్ ప్రాంత సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడే వ్యక్తి మల్లు రవి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ బహదూర్, రాంచందర్, ఈశ్వర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత: కేసు నమోదు

ఉప్పునుంతల: మండల సరిహద్దులోని దుందుబీ వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం ఉదయం జప్తీ సదగోడు సమీపంలోని కేఎల్‌ఐ కాలువ వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గట్టుకాడిపల్లికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ అంజనేయులుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ లెనిన్ తెలిపారు.

నిమిషం నిబంధన ఎత్తేయాలి



కొల్లాపూర్: ఇంటర్ పరీక్షలకు నిమిషం నిబంధనలను ఎత్తేయాలని బీఆర్‌ఎస్‌వీ జిల్లా నాయకుడు డి.శేఖర్, పీయూఎస్‌ఎస్ నాయకుడు బి.దాస్ డిమాండ్ చేశారు. పట్టణంలోని గాయత్రీ కళాశాల ఎదుట ఇంటర్ విద్యార్థులతో కలిసి వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు నిమిషం నిబంధన పెట్టడం సరైంది కాదన్నారు. గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు సకాలంలో రాకపోవడంతో విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్షలకు హాజరుకాలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిమిషం నిబంధన కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఓటుతోనే దేశ భవిష్యత్



నాగర్‌కర్నూల్‌లో ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో



కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

కందనూలు: ఓటుతోనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉంటుందని డీఆర్‌డీఓ చిన్న ఓబులేసు అన్నారు. శుక్రవారం ఎన్నికల అవగాహన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ అధికారి, సహాయ పోలింగ్ అధికారి, బూత్ ఏజెంట్, పలు అధికారులుగా విద్యార్థులు వ్యవహరించారు. విద్యార్థులు వరుస క్రమంలో నిల్చొని ఓటు హక్కును వినియోగించుకొని సంబురపడ్డారు. కార్యక్రమంలో సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఎలక్షన్ డీటీ కిరణ్, కళాశాల ప్రిన్సిపాల్ మధుసూధన్ శర్మ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్వకుర్తి: ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాది లాంటిదని డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో యువకులకు పార్లమెంట్‌పై అవగాహన కల్పించారు. స్వామి వివేకానంద సేవా బృందం, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నైబర్ హుడ్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఎస్పీ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి కోటా నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ శర్వాణీ, స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్, సభ్యులు చింటూ, ఉపాధ్యాయులు సైదులు, శ్రీను పాల్గొన్నారు.

అమ్రాబాద్: స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో విద్యార్థులు మాక్‌పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ అధికారిగా, బూత్ అధికారులుగా, ఎన్నికల సిబ్బందిగా విద్యార్థులు వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మదన్‌మోహన్ తెలిపారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ..!



కాంసానిపల్లి ప్రాథమిక పాఠశాలలో



చిట్లంకుంట పాఠశాలలో

ఉప్పునుంతల: మండంలోని కాంసానిపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ చంద్రశేఖర్, పాఠశాల హెచ్‌ఎం విజయకుమార్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

అమ్రాబాద్: పదర మండలంలోని చిట్లంకుంట ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గం టీఎస్‌ఎస్‌ఫ్ అధ్యక్షుడు చౌటగణేష్, చిట్లంకుట గ్రామానికి చెందిన బాలయ్యలు పాఠశవాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. హెచ్‌ఎం కృష్ణవేణి, జ్యోతిలాల్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు నిరంజన్ ఉన్నారు.

రైతులకు పూర్తిస్థాయిలో సేవలు అందిస్తాం



పూజలు నిర్వహిస్తున్న సత్తు భూపాల్‌రావు

ఉప్పునుంతల: రైతులకు పూర్తిస్థాయిలో సేవలు అందిస్తామని పీఏసీఎస్ అధ్యక్షుడు సత్తు భూపాల్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం(పీఏసీఎస్) భవనంలో కార్యాలయ కార్యకలాపాలు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డు నిధులు రూ. 2 కోట్లకు పైగా వెచ్చించి అధునాతన సౌకర్యాలతో భవనం నిర్మించినట్లు పేర్కొన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రఘునాథరావు, సూపరింటెండెంట్ మధురావు, సీనియర్ ఇన్‌స్పెక్టర్ నారాయణ్‌రెడ్డి, సీఈఓ రవీందర్‌రావు, కొండనాగుల పీఏసీస్ సీఈఓ రాజవర్ధన్‌రెడ్డి, డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, నారాయణ్‌రెడ్డి, శ్రీనివాసులు, సాయిబాబు, కల్పన, రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

వెల్దండ: యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గీతా మెడికల్ షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత నైపుణ్యాలను పెంపొందించుకొని ఉపాధి రంగాలను ఎంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పాపిశెట్టి రాము, సింగల్‌విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్, అల్లాజీగౌడ్, నాగరాజుగౌడ్, రవిగౌడ్, మదన్‌గౌడ్, నిరంజన్, రషీద్, రామకృష్ణ, కిష్టాల్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

అచ్చంపేట రూరల్: మండలంలోని సింగారం అంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని విద్యుత్‌దీపాలతో అలంకరించారు. గ్రామంలో పండుగ వాతావరణ తలపించింది. ఆడపడుచులు పుట్టింటికి చేరుకున్నారు. సామూహిక నవగ్రహపూజ, హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠ



హాజరైన వాసవీ, వనితా క్లబ్ సభ్యులు

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని శిశుమందిర్ పాఠశాలలో శుక్రవారం వాసవీ, వనితా క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రూ.2.50 లక్షలతో సరస్వతీ దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ దామోదర్‌రెడ్డి, జూలూరు రమేష్ బాబు, కల్వ మనోహర్, కల్వ హరికృష్ణ, కల్మిచర్ల రమేష్, గోపాల్, జగదీశ్వర్, చంద్రశేఖర్, సత్యం, శ్రీధర్, శ్రీలక్ష్మీ శ్రీనివాసులు, శ్రీనివాసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలకు ఈకేవైసీ నమోదు



లింగాల మండలం పెంటలలో ఈకేవైసీ నమోదు చేస్తున్న ఏఈఓ మానస

మన్ననూర్: ఆదివాసి చెంచు రైతులకు పీఎం కిసాన్ లబ్ధిదారులుగా అవకాశం కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఈకేవైసీ కార్యక్రమాన్ని చేపట్టారు. నల్లమల అటవీ లోతట్టు గ్రామ పంచాయతీ అప్పాపూర్ సమీప చెంచు పెంటల్లో ఫారెస్ట్ పట్టాలు కలిగి ఉన్న ఆదివాసి రైతులకు పీఎం కిసాన్ ఆర్థిక సహాయానికి అవకాశం కల్పించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. కొంత మంది రైతుల ఆధార్‌కు ఫోన్ నంబర్ లింక్ కాకపోవడంతో మొహం, ఐరీష్ తీసుకుంటున్నారు. కార్యక్రమంలో లింగాల మండల వ్యవసాయ అధికారి సురేందర్‌రెడ్డి, మానస, గ్రామ కార్యదర్శి జైపాల్, మాజీ సర్పంచ్ బాలగురువయ్య పాల్గొన్నారు.

లింగాల: మండల పరిధిలోని నల్లమల టవీ ప్రాంతంలో ఉన్న పలు చెంచు పెంటలను శుక్రవారం మండల వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా అప్పాపూర్ గ్రామ పంచాయతీలో అప్పాపూర్ పెంటతో పాటు పరిసర ప్రాంతాలలో ఉన్న పెంటలను సందర్శించారు. కొత్తగా మంజూరు అయిన అటవీ పట్టాలకు ఈకేవైసీపై చెంచులకు అవగాహన కల్పించారు. భూములకు పీఎం కిసాన్ పథకం ద్వారా ఈకేవైసీ తప్పని సరి కావడంతో అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టారు. చెంచుల మొహం, ఐరీష్‌లను యాప్‌లో నమోదు చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సురేంద్రరెడ్డి, మానస, పంచాయతీ కార్యదర్శి జయపాల్, చెంచు రైతులు పాల్గొన్నారు.

సదస్సును విజయవంతం చేద్దాం

పెద్దకొత్తపల్లి: జిల్లా కేంద్రంలో ఈ నెల 3వ తేదీన నిర్వహించనున్న అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో సాహిత్య సదస్సు, కవి సమ్మేళనం నిర్వహిస్తునట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సాయిశంకరాచారి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు హాజరై అరసం సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

5 నుంచి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 5 నుంచి మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్‌లకు ఆలయ చైర్మన్ కల్వ మనోహర్ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 6న వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవానికి హాజరుకావాలని వారిని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, హరికృష్ణ, సంతూయాదవ్, ఆరీఫ్, రాజయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

బీఎస్పీ బలోపేతమే లక్ష్యం



తెలకపల్లి: బీఎస్పీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు శివశంకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వట్టిపల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తారని పేర్కొన్నారు. ఆయన గెలుపుకోసం కార్యకర్తల సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు చెన్నయ్య, ఆంజనేయులు, ప్రభాకర్, గణేష్, శేఖర్, నిరంజన్, రాజు, వంశీ, శ్రీకాంత్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కోడిగుడ్ల అమ్మకంపై విచారణ

ఉప్పునుంతల: మండలంలోని కాంసానిపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేసే కోడిగుడ్లను కిరాణం దుకాణంలో అమ్మకంపై గ్రామస్తులు చేసిన ఫిర్యాదుపై శుక్రవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అమృతమ్మ, బీపాషాలు విచారణ నిమిత్తం గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. గతనెల 25వ తేదీన గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు బొలేరో వాహనంలో కోడిగుడ్లు సరఫరా చేసేందుకు వచ్చారు. పక్కనే ఉన్న కిరాణ దుకాణ వ్యాపారికి రూ. 100కు ఒక ట్రే చొప్పున మూడు ట్రేలు వాహనం డ్రైవర్ విక్రయించినట్లు విచారణలో తేలింది. ఈ మేరకు వ్యాన్ డ్రైవర్ ఆంజనేయలుఊ ఒప్పుకున్నట్లు వారు తెలిపారు. విచారణ వివరాలను సీడీపీఓకు రిపోర్టు చేస్తామని వారు పేర్కొన్నారు.

వైద్య శిబిరాలు ప్రారంభం

దోమలపెంట: శ్రీశైలం పుణ్యక్షేత్రానికి పాదయాత్రగా వస్తున్న శివ మాలధారులకు నాగర్‌కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దోమలపెంట, ఈగలపెంట, ఎడమ పాతాళగంగ స్నానాలఘాట్ వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. వటువర్లపల్లిలోని పీహెచ్‌సీ డాక్టర్లు అభిలాష్, గౌతమ్ పర్యవేక్షణలో వైద్య సిబ్బంది జ్యోతి, శశికళ, ఆశ వర్కర్లు శివ స్వాములకు వైద్య సేవలందిస్తున్నారు. శివస్వాములు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరారు.

వివాదాస్పద కౌన్సిలర్

- గతంలో గుప్తనిధుల తవ్వకాల్లోనూ పట్టుబడిన వైనం
- గత ప్రభుత్వ హయాంలో కబ్జాలు, బెదిరింపులు



నాగర్‌కర్నూల్: అధికార పార్టీలో ఉన్నప్పుడు చేసిన దందాలు, వసూళ్లు, కబ్జాలు ఒక్కొక్కటిగా బయట పడుతుండడంతో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఓ కౌన్సిలర్ తీరు ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో చర్చనీయాంశమైంది. గత ప్రభుత్వ హయాంలో సదరు కౌన్సిలర్ అధికారులను బెదిరించినా.. బ్లాక్‌మెయిల్ చేసినా.. అక్రమ వసూళ్లకు పాల్పడినా.. అప్పటి ఓ ప్రజాప్రతినిధి అండదండలతో ఇష్టారీతిగా వ్యవహరించాడు. కాగా ప్రస్తుతం బీఆర్‌ఎస్ ఓడిపోయి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో సదరు కౌన్సిలర్ చేసిన తప్పులు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. దీంతో అవేమి బయటకు రాకుండా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు చేయని ప్రయత్నమంటూ లేదు. పదేళ్ల పాటు సదరు కౌన్సిలర్ తీరును గమనించిన కాంగ్రెస్ నాయకులు తనను చేర్చుకునే ప్రసక్తే లేదని అడ్డుపడుతున్నారు.

గుప్తనిధుల తవ్వకాల్లోనూ...

2014లో బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం అప్పుడప్పుడే కౌన్సిలర్ గెలిచిన సమయంలో గుప్తనిధుల కోసం త్వకాలు చేస్తూ పట్టుబడ్డాడు. అయితే అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ కావడం, అప్పటి ప్రజాప్రతినిధి అండదండలు ఉండటంతో ఈ సంఘటన నుంచి ఎలాంటి చర్యలు లేకుండా బయటపడ్డాడు. అయినా కౌన్సిలర్ తీరు మాత్రం మారలేదు. మున్సిపాలిటీలో తన అధికారం, ప్రజాప్రతినిధి అండతో అక్రమ వసూళ్లకు తెరలేపాడు. ఎక్కడ కొత్త ఇంటి నిర్మాణం చేపడితే అక్కడ చేతివాటం ప్రదర్శించేవాడు. ప్రజాప్రతినిధి అండకూడా ఉండడంతో అధికారులు సైతం ఎదురు చెప్పేందుకు వెనకాడేవారు. ఇటీవల జిల్లాకేంద్రంలోని చెరువు కట్టకు వెళ్లే రోడ్డులో నిర్మిస్తున్న ఓ నిర్మాణం వద్ద రూ.5లక్షలు వసూలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇవే కాకుండా మున్సిపాలిటీతోపాటు బీసీ కాలనీలో ప్లాట్ల దందా, ఇతర కొన్ని శాఖల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.

నాయకుల చుట్టూ ప్రదక్షిణలు

ఇటీవల జరిగిన ఎన్నికల్లో నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి గెలుపొందారు. దీంతో సదరు కౌన్సిలర్ బాధితులంతా ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డిని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నట్లు సమాచారం. దీంతో తన కబ్జా ఎక్కడ బయటపడుతుందోనన్న భయంతో పార్టీ మారేందుకు చేయని ప్రయత్నం లేదు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని కలిపించాలని కాంగ్రెస్ నాయకుల చుట్టూ తిరిగి విఫలయత్నం చేశారు. జిల్లాకేంద్రంలో కౌన్సిలర్ చేరికకు అందరూ అడ్డుపడటంతో, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సొంత గ్రామమైన తూడుకుర్తికి చెందిన నాయకులతో పైరవీలు మొదలుపెట్టారు. ఇంతలోనే పట్టణంలో ఓ సంచలన కేసులో తన పేరు కూడా ఉండడంతో ఈ ప్రయత్నాలు నిలిచిపోయాయి. గత ప్రభుత్వం హయాంలో చేసిన తప్పులను ఇప్పటికైనా వెలికితీసి సదరు కౌన్సిలర్ ఆగడాలను అరికట్టాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు డిమాండ్ చేస్తున్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



అచ్చంపేటలో జీరో కరెంట్ బిల్లును చూయిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట రూరల్: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో గృహజ్యోతి పథకాన్ని ఆయన ప్రారంభించారు. లబ్ధిదారులకు జీరో కరెంట్ బిల్లును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో నాలుగు గ్యారంటీలను అమలు చేస్తున్నామన్నారు. అంతకుముంగా గ్రామీణ వైద్యులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ అధికారి ఆంజనేయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: ఆరు గ్యారంటీల్లో భాగంగా ఉచిత విద్యుత్ పథకం శుక్రవారం అమలులోకి వచ్చింది. మండల కేంద్రంలో ఓ ఇంటి యజమానికి సంబంధించిన మీటర్ రీడింగ్‌ను నమోదు చేయగా మొత్తం 200 యూనిట్లలోపు ఉంటడంతో జీరో బిల్లు రశీదును ఇంటి యజమానురాలు మణెమ్మకు లైన్ ఇన్స్‌పెక్టర్ శేఖర్ అందజేశారు. కార్యక్రమంలో నరేష్, రమేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

ధరణి సమస్యలు పరిష్కరిస్తాం

చారకొండ: మండల వ్యాప్తంగా 402 ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తహసీల్దార్ ప్రమీల తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. ఈనెల 9 వరకు పూర్తి స్థాయిలో ధరణి సమస్యలను పరిష్కారం కోసం చేస్తామన్నారు.

92 మంది విద్యార్థులు గైర్హాజరు

కల్వకుర్తి: ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆంగ్లం పరీక్షకు 92 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లుగా చీఫ్ సూపరిండెంట్ సురేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 7 పరీక్షా కేంద్రాలలో 1,584 మంది విద్యార్థులకు గాను 1,493 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండగా, విద్యార్థులకు పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

అటవీ శాఖ పాత భవనంలో మంటలు



అమ్రాబాద్: మండల కేంద్రంలోని అటవీ శాఖ పాత భవనంలో శుక్రవారం మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న ఫారెస్టు, పోలీస్ క్వార్టర్స్ సిబ్బంది అప్రమత్తమై 100కు డయల్ చేసి సమాచారం అందించారు. అమ్రాబాద్ అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. అయితే పాత భవనంలో చెత్తాచెదారంతోపాటు కట్టెలు ఉన్నాయని ప్రహరీ రోడ్డు పక్కన ఉన్నందున ఎవరైనా సిగరెట్ తాగి పడేయడం వల్ల మంటలు చెలరేగి ఉండవచ్చిన అటవీ శాఖ అధికారులు అనుమానిస్తున్నారు.

టెట్ నిర్వహించాలి

తాడూరు: ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించడం హర్షించదగ్గ విషయమని బహుజన ముక్తి పార్టీ బీఎంఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ విజయ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టెట్ నిర్వహించకుండ డీఎస్సీని ప్రకటించడం సరికాదన్నారు. నిరుద్యోగులు చాలామంది నష్టపోతారని ఆవేదన్య వ్యక్తం చేశారు. సమావేశంలో మాలమహానాడు నాయకులు జెట్టి చంద్రయ్య, స్వామి పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

అమ్రాబాద్: వాహన దారులు నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని పదర ఎస్‌ఐ రాజు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరుతో మాట్లాడారు. మద్యం తాగి వాహనాలు నడుపొద్దన్నారు. ప్రతి వాహనదారుడు లైసెన్స్, వాహనానికి సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు.

బాధ్యతలు చేపట్టిన అచ్చంపేట ఆర్డీఓ



అచ్చంపేట రూరల్: అచ్చంపేట రెవెన్యూ డివిజన్ ఆఫీసర్‌గా మాధవి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవలే బాధ్యతలు చేపట్టిన ఆర్డీఓ సుబ్రహ్మణ్యం నల్లగొండ జిల్లా భూ సేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీఓ మాధవికి కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందించారు.

కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లించాలి



వెల్దండ: జాతీయ ఉపాధి హామీపథకం పనులకు వెళ్తున్న కూలీలకు సకాలంలో డబ్బులు అందించాలని ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెద్దాపూర్‌లో పోస్టాఫీసులో కూలీల వివరాలను పరిశీలించారు. పోస్టల్ ద్వారా ఎంతమంది కూలీలకు డబ్బులు చెల్లిస్తున్నారు, ఎన్ని డబ్బులు పెండింగ్ ఉన్నాయని వివరాలను సేకరించారు. ప్రతి ఒక కూలీ పోస్టాఫీసులో ఖాతాను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఏపీఓ ఈశ్వర్, ఈసీ దేవేందర్, తదితరులు ఉన్నారు.

బహుమతుల ప్రదానం

తాడూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం బహుమతులు అందజేశారు. సైన్స్‌డే సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. అదేవిధంగా అంతారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కూడ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం అనీల్‌రెడ్డి, వాసవీక్లబ్ ప్రతినిధి రాఘవేందర్, ఉపాధ్యాయురాలు స్నేహలత, పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కల్వకుర్తిరూరల్: మండలంలోని రఘుపతిపేట గ్రామానికి చెందిన రవి అనారోగ్యంతో మృతిచెందాడు. సాయిరాం మెడికల్ దుకాణ యజమాని రాము బాధిత కుటుంబానికి శుక్రవారం రూ. 3వేల ఆర్థికసాయం అందజేశారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

సాక్షి, నెట్‌వర్క్: ఉప్పునుంతల మండలం తాడూరులో 202 పశువులకు, చారకొండలో 66 ఆవులు, 42 గేదెలు, కోడేరు మండలం మాచుపల్లిలో 132 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో ఉప్పునుంతల, చారకొండ, కోడేరు పశువైద్యాధికారులు నరేందర్, శివకుమార్, భానుకిరణ్ ఉన్నారు.